## భవన నిర్మాణ కార్మికుడికి ఎమ్మెల్యే నివాళి


మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయుడు

అయిజ, జూన్ 16: భవన నిర్మాణ కార్మిక జిల్లా నాయకుడు దేవసాయం (58) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు ఆయన స్వగృహానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దేవన్న, నాయకులు అంజిబాబు, సైమన్, లెనిన్‌బాబు, దేవరాజు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు బీఆర్ఎస్ అండ

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- ఇన్సూరెన్స్ చెక్కుల అందజేత


శ్యామ్‌సుందర్‌రెడ్డి కుటుంబీకులకు చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

కొత్తకోట, జూన్ 16 : బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కనిమెట్ట గ్రామానికి చెందిన బోయ భాస్కర్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందాడు. అలాగే అమడబాకుల గ్రామానికి చెందిన శ్యామ్‌సుందర్‌రెడ్డి మృతి చెందాడు. వారి కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ తరఫున రూ. 2లక్షల ఇన్సూరెన్స్ చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక, ప్రశాంత్, విశ్వేశ్వర్, చెన్నకేశవరెడ్డి, పరమేశ్, గుంతమల్లేశ్, రాము, జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిర్మించారు.. వదిలేశారు

- ప్రారంభానికి నోచుకోని ఎమ్మార్సీ భవనం
- రూ.31లక్షలతో నిర్మాణం
- సమావేశాలకు ఉపాధ్యాయుల ఇక్కట్లు



పనులు పూర్తిచేసుకొని ప్రారంభానికి నోచుకోని ఎమ్మార్సీ భవనం

చిన్నంబావి, జూన్ 16: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం గత ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం నూతన జిల్లాలతోపాటు నూతన మండలాలను ఏర్పాటు చేసింది. ప్రజలకు పాలన దగ్గర కావాలనే ఉద్దేశంతో మండలాలు ఏర్పాటైన నాటినుంచి అన్ని శాఖల కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం భవన నిర్మాణాలను చేపట్టింది. కొన్ని మండలాల్లో భవన నిర్మాణాలు పూర్తయినా ప్రభుత్వం మారి ఆరునెలలైనా ప్రారంభానికి నోచుకోవడం లేదు. చిన్నంబావి మండల కేంద్రంలో రూ.31లక్షలతో నిర్మించిన ఎమ్మార్సీ భవన నిర్మాణం పూర్తయి ఆరు నెలలైంది. నూతనంగా ఏర్పడిన చిన్నంబావి మండలంలో మొత్తం 17 పంచాయతీలు ఉండగా అందులో జెడ్పీహెచ్ఎస్‌లు 8, ప్రాథమిక పాఠశాలలు 21, కేజీబీవీ 1 పాఠశాల మొత్తం 30 పాఠశాలలు ఉన్నాయి. వనరుల శాఖ కార్యాలయం ఏర్పాటైతే ఉపాధ్యాయుల సమావేశాలు ఏర్పాటుతో సమస్యలను చర్చించేందుకు వీలుంటుంది. గతంలో ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించాలంటే దగడపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించేవారు. సమావేశం నిర్వహించే సమయంలో విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనకు ఇబ్బంది కలిగేది. ఈ నూతన విద్యా సంవత్సరమైనా భవనాన్ని ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. వెంటనే మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి ఉపాధ్యాయులు, విద్యార్థులకు కేంద్ర బిందువుగా ఉండే ఎమ్మార్సీ భవనాన్ని ప్రారంభించేలా చూడాలని మండల ప్రజలు కోరారు.

## దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల రూరల్, జూన్ 16: పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సీపీగేట్-2024 నోటిఫికేషన్ విడుదలైందని, ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల17వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పీజీ సెంటర్ గద్వాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్‌రెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. డిగ్రీ పూర్తయిన విద్యార్థులతోపాటు డిగ్రీ తృతీయ సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులు కూడా ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గద్వాల పీజీ సెంటర్‌లో ఎంఏ తెలుగు, ఎంఏ ఇంగ్లిష్, ఎంకామ్ కామర్స్, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, ఎంబీఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎంబీఏ కోర్సులో ప్రవేశానికి ఐసెట్-2024 అర్హత సాధించి ఉండాలన్నారు.

## అచ్చెమ్మకు ఆర్థిక సాయం

వడ్డేపల్లి, జూన్16: మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్‌లో అనాథగా జీవిస్తున్న అచ్చెమ్మకు శాంతినగర్ సేవా సమితి ఆదివారం ఆర్థిక సాయం చేశారు. అచ్చెమ్మకు కొన్నేండ్లుగా సహాయ, సహకారాలు అందిస్తున్న సేవాసమితి సభ్యులు అదేబాటలో రూ.4వేలను అందజేయడమే కాకుండా మౌలిక వసతులను అందజేశారు. ఆధార్‌కార్డు లేని కారణంగా పింఛను రావడంలేదని, మతిస్థిమితం కూడా సరిగా లేదని కావున ఆమెకు ప్రతినెల ఆర్థిక సాయం అందించే ప్రయత్నం చేస్తామన్నారు. ప్రభుత్వం ఆమె అవసరాలను గుర్తించి సాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో షేక్ అస్లాం షరీఫ్, నాగరాజు, రమేశ్, మాలిక్, ఆటో ఖలీల్, గౌసు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

వీపనగండ్ల, జూన్16 : మండలంలోని కల్వరాల గ్రామానికి చెందిన కాశీనాథ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను వారి నివాసంలో ఆదివారం పరామర్శించి, ఆపద సమయంలోనే మనోధైర్యంగా ఉండాలని, బాధిత కుటుంబానికి అండగా పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఎండీ సర్దార్, రవీందర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం

## విద్య, వైద్యం, ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, జూన్ 16 : జిల్లాలో ప్రజా సమస్యలతోపాటు విద్య, వైద్యం సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఉంటుందని కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్‌కు బదిలీపై వచ్చిన నూతన కలెక్టర్ ఆదర్శ్ సురభికి అదనపు కలెక్టర్ ఎం.నగేశ్ పూలమొక్కతో ఆహ్వానం పలికారు. అనంతరం కలెక్టర్ చాంబర్‌లో ఆయన కలెక్టర్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు పరిష్కారం చూపడంతోపాటు విద్యార్థులకు మెరుగైన విద్య, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్‌కు ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి పూలబొకే అందజేసి శాలువా కప్పి సన్మానించారు. జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కలిసి కృషి చేద్దామని, తనవంతుగా పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అదేవిధంగా జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది కలెక్టర్‌కు పూలమొక్కలు అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో డీపీఆర్వో సీతారాం, మార్కెటింగ్ అధికారి స్వర్ణసింగ్, డీఈవో గోవిందరాజులు, యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి సుధీర్‌రెడ్డి, సీపీవో చంద్రశేఖర్, డీటీ మధు పాల్గొన్నారు.


అధికారులతో కలిసి కలెక్టరేట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR**
**ARB CLAIM PETN NO: 108 OF 2023**
BETWEEN:
**M/S. NEESTHAM CHITS (P) LTD., WANAPARTHY BRANCH.,**
Represented by its Authorised Signatory
Senior Manager Sri. V. Pandu, **..DISPUTANT**
**WPFL-07/25**
**AND**
1. Hanumanthu Mudavath, S/o. Mudavath Gegya, aged 31 years, R/o. H.No. 2-36, Erragattu Thanda, Kasim Nagar, Thirmalapur, Wanaparthy District-509206.
2. Rathlavath Balram, S/o. Rathlavath Ramulu, aged 35 years, R/o. H.No. 3-111, Kambalapur Thanda, Sri Rangapur, Wanaparthy District - 509120., Occ: Senior Asst, Emp No. 1760748, O/o.District Collectorate, Wanaparthy District.
3. Thirupathaiah Madugula, S/o. Gandhi, aged 43 years, R/o. H.No. 1-135, Madgula Village & Mandal, Ranga Reddy District-509327.,Occ: Panchayath Secretary, Emp No. 1738999, O/o. MPDO Office, MPP Ghanpur, Wanaparthy District-509380.
**...Opponents**
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 1,60,400-00** the same is posted to Date: **06-07-2024** for your appearance before the office of **Deputy Registrar of Chits/Arbitrator, Mahaboobnagar District, H.No. 7-5-108/2/A, Venkateshwara Colony. Mahaboobnagar, at: District Registration Office. at 11-30 AM.,** If you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the above dispute will be heard and decided exparte.
**(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)**
Sd/- **VADYALA SRINIVAS REDDY**, Advocate (2241/2000)
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59. Cell: 98488 72146
COUNSEL FOR THE DISPUTANT

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR**
**ARB CLAIM PETN NO: 26 OF 2023**
BETWEEN:
**M/S. NEESTHAM CHITS (P) LTD., WANAPARTHY BRANCH.,**
Represented by its Authorised Signatory
Senior Manager Sri. V. Pandu, **..DISPUTANT**
**WPGL-02/29**
AND
1. Chandini Mudavath, W/o. R. Thirupathi, aged 34 Years, R/o. H.No. 3-91/A, Annaram Thanda, Pangal Mandal, Wanaparthy District-509120.
2. Srinivas Basvoju, S/o. Rajanarsaiah, aged 43 years, R/o. H.No. 1-2-119, Comsary Bazar, New Bowenpally, Thirumalgiri, Secunderabad-500011.,Occ: Asst Reserve Sub Inspector, ARSI-60, O/o. TSSP, 1st Btln, Hyderabad -500045.
3. Nagaraju Bogini, S/o. Bogini Swamy, aged 41 years, R/o. H.No.3-24-77, Chakali Veedi, Near Gandhi High School, Kollapur Village & Mandal, Nagarkurnool District., Occ:Police Constable, Emp ID No. 2005057432, O/o. Police Station Wanaparthy Rural, Wanaparthy.
4. Rathlavath Srinu Naik, S/o. R. Babu Naik, aged 34 years, R/o. H.No. 4-39, Nagulapally Village, Kodair Mandal, Nagarkurnool District., Occ: Police Constable, Emp ID No.2012015779, O/o. Police Station Wanaparthy Rural, Wanaparthy.
5. Rathlavath Thirupathi, S/o. Rathlavath Narya, aged 35 years, R/o. H.No. 3-91/A, Annaram Thanda, Pangal Mandal., Wanaparthy District-509120. Occ: Police Constable, Emp ID No. 1252852, O/o. TSSP, 1st Btln, Hyderabad-500045. **..OPPONENTS**
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 3,70,500-00** the same is posted to Date: **06-07-2024** for your appearance before the office of **Deputy Registrar of Chits/Arbitrator. Mahaboobnagar District, H.NO. 7-5-108/2/A, Venkateshwara Colony, Mahaboobnagar, at: District Registration Office. at 11-30 AM.,** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.
(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/- **VADYALA SRINIVAS REDDY**, Advocate (2241/2000)
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERABAD-59. Cell: 98488 72146
COUNSEL FOR THE DISPUTANT

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR**
**ARB CLAIM PETN NO: 103 OF 2023**
BETWEEN:
**M/S. NEESTHAM CHITS (P) LTD., WANAPARTHY BRANCH.,**
Represented by its Authorised Signatory
Senior Manager Sri. V. Pandu, **..DISPUTANT**
**WPGL-02/20**
AND
1. Bhaskar Mudavath, S/o. Mudavath Chandru, aged 36 years, R/o. H.No. 4-15, Thellarlapally Thanda, Pangal Mandal, Wanaparthy District-509120., Occ: Business.
2. Kethavath Lingya, S/o. Kethavath Sekya, aged 41 years, R/o. H.No. 1-56, Thellarlapally Thanda, Pangal Mandal, Wanaparthy District-509120., Occ: Sub-Inspector of Police, Emp No. 1470418, O/o. Police Station Miyapur, Cyberabad, Hyderabad.
3. Kethavath Krishna, S/o. Megya, aged 36 years, R/o. H.No. 1-2, Thellarlapally Thanda, Pangal Mandal, Wanaparthy District-509120., Occ: Police Constable, PO No. 2600, O/o. Police Station Pentlavelli, Nagarkurnool District.
4. Kethavath Murali Naik, S/o. Chandru Kethavath, aged 29 years, R/o. H.No. 1-81, Thellarlapally Thanda, Pangal Mandal, Wanaparthy District-509120., Occ: SGT Teacher, Emp No. 3400242, O/o. ZPHS School Kyathanpally. Damaragidda Mandal, Narayanpet District. **...OPPONENTS**
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 4,73,600-00** the same is posted to Date: **06-07-2024** for your appearance before the office of **Deputy Rogistrar of Chits/Arbitrator. Mahaboobnagar District H.No. 7-5-108/2/A, Venkateshwara Colony, Mahaboobnagar, at: District Registration Office. at 11-30 AM.,** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.
(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/- **VADYALA SRINIVAS REDDY**, Advocate (2241/2000)
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERABAD-59. Cell: 98488 72146
COUNSEL FOR THE DISPUTANT

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR**
**ARB CLAIM PETN NO: 104 OF 2023**
BETWEEN:
**M/S. NEESTHAM CHITS (P) LTD., WANAPARTHY BRANCH.,**
Represented by its Authorised Signatory
Senior Manager Sri. V. Pandu, **..DISPUTANT**
**WPGL-02/15**
AND
1. Sumalatha Yennam @ Sumalatha Annam, W/o. Anand Kumar Reddy, aged 32 years, R/o. H.No. 6-86, Kethepally Village, Pangal Mandal, Wanaparthy District-509120., Occ: House Wife.
2. Anand Kumar Reddy Yennam, S/o. Y. Gal Reddy, aged 40 years, R/o. H.No. R/o. H.No. 6-86, Kethepally Village, Pangal Mandal, Wanaparthy District-509120., Occ: Business,
3. Mudavath Sakru, S/o. Mudavath Devla, aged 45 years, R/o. H.No. 42-22/B, Sai Nagar Colony, Wanaparthy Town & District-509103., Occ: SGT Teacher, Emp No. 1747624, O/o. Primary School Punya Nayak Thanda, Wanaparthy Mandal & District-509103.
4. Jayaramulu Nanavath, S/o. Nanavath Chadru, aged 53 years, R/o. H.No. 42-31/1/B/7, Sai Nagar Colony, Ward No. 14, Wanaparthy Town & District-509103. Occ: Excise Constable, Emp No. 1737651, O/o. Inspector Pro & Excise, Check Post, Krishna, Narayanpet District. **... OPPONENTS**
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 4,43,300-00** the same is posted to Date: **06-07-2024** for your appearance before the office of **Deputy Registrar of Chits/ Arbitrator. Mahaboob nagar District, H.No. 7-5-108/2/A, Venkateshwara Colony, Mahaboobnagar, at: District Registration Office., at 11-30 AM.,** If you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the above dispute will be heard and decided exparte.
(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/- **VADYALA SRINIVAS REDDY**, Advocate (2241/2000)
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERABAD-59. Cell: 98488 72146
COUNSEL FOR THE DISPUTANT

## నిరుద్యోగ భృతి అమలు చేయాలి

పాన్‌గల్, జూన్ 16: అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీని వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌నాయక్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ భృతి రూ.4వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ నెరవేర్చలేదని, అదేవిధంగా జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ప్రారంభించలేదని విమర్శించారు. సాధ్యం కాని హామీలతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెడుతుందన్నారు. హామీల అమలుకోసం బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## చంద్రగుండ మఠాన్ని సందర్శించిన కర్ణాటక స్వామీజీ

గోపాల్‌పేట, జూన్ 16 : కర్ణాటక రాష్ట్రం గుల్బార్గాకు జిల్లా షాబాద్‌కు చెందిన సంగమేశ్వర సంస్థాన మఠాధిపతులు తనసవహల్లి శ్రీ షాభర రేవణ సిద్ధి చరణ్యేశ్వరా వివాచర్యా మహాస్వామీజీ ఆదివారం మండల కేంద్రంలోని చంద్రశేఖర స్వామీజీ మఠాన్ని సందర్శించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల్లో బిజినేపల్లి మండలంలోని నందివడ్డెమాన్ శనేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు గవ్వ మఠం విశ్వనాథశాస్త్రి భక్తులు మంజుల, విశ్వేశ్వరయ్య, విజయమ్మ పాల్గొన్నారు.


గోపాల్‌పేట చంద్రగుండ మఠంలో చరణ్యేశ్వరా వివాచర్యా స్వామీజీ

## ముస్తాబవుతున్న ఈద్గా

కొత్తకోట, జూన్ 16 : బక్రీద్ పండుగ సందర్భంగా నమాజ్ కోసం వచ్చే ముస్లింలకు అసౌకర్యం కలగకుండా పట్టణంలోని ఈద్గా మైదానాన్ని ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ సుఖేషిని డోజర్ సాయంతో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు. అలాగే మసీదు వద్ద శుభ్రం చేసి మురుగు కాల్వల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లాలని మున్సిపల్ కమిషనర్ సూర్యనారాయణకు కౌన్సిలర్ ఖాజమైనుద్దీన్ కోరారు. సోమవారం ఉదయం 9గంటలకు పట్టణంలోని ఈద్గా వద్ద బక్రీద్ పండుగ సందర్భంగా ఈదుల్ జుహ ప్రార్థన ప్రారంభమవుతుందని, ముస్లింలు సమయపాలన పాటించి ప్రార్థనలో పాల్గొనాలని జామే మసీదు కమిటీ అధ్యక్షుడు అబ్దుల్లా సాబ్ కోరారు. ఈద్గా మైదానాన్ని శుభ్రం చేయించిన మున్సిపల్ చైర్‌పర్సన్‌కు కోఆప్షన్ సభ్యులు వసీంఖాన్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండీ తాహేర్‌బాబా, 15వ వార్డు యూత్ అధ్యక్షుడు ఎండీ సాధిక్ కృతజ్ఞతలు తెలిపారు.


ఈద్గా వద్ద శుభ్రం చేయిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

- మరో యువకుడికి తీవ్రగాయాలు

కొత్తకోట, జూన్ 16 : బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు ముందు వెళ్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఇనుప రేలింగ్‌కు ఢీకొట్టడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరి గాయాలైన ఘటన ఆదివారం తెల్లవారుజామున మండలంలోని నాటవెల్లి ఎన్‌హెచ్-44పై చోటు చేసుకున్నది. ఎస్సై మంజునాథ్‌రెడ్డి కథనం ప్రకారం నంద్యాల జిల్లా డోన్ మండలం తాటిమాను కొత్తూరు గ్రామానికి చెందిన జాలగిరి మల్లేశ్ కుటుంబంతో కలిసి కొన్నేండ్లుగా హైదరాబాద్‌లోని గౌలిపురంలో నివాసం ఉంటూ కూలీపనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండేవాడు. ఇతడికి భార్యతో పాటు ఇద్దరు కూతుళ్లు, కుమారుడు జాలగిరి సురేంద్ర(22)ఉన్నాడు. సురేంద్ర, ఎరుకలి సురేశ్ ఇద్దరు బంధువులు కాగా డ్రైవర్లుగా పని చేస్తుండేవారు. సురేశ్ స్వస్థలం కర్నూల్ జిల్లా ఆదోనీ మండలం ముత్కూర్ గ్రామం. కాగా సురేశ్‌కు కొడుకు పుట్టడంతో బాలుడిని చూసేందుకు వీరిద్దరు బైక్ తీసుకొని సురేశ్ స్వగ్రామానికి శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరారు. ఆదివారం తెల్లవారు జామున మండలంలోని నాటవెల్లి ఎన్‌హెచ్-44 పై ఓవర్ బ్రిడ్జిపై రాగానే గుర్తు తెలియని వాహనం వీరిని ఓవర్‌టేక్ చేసి అడ్డంగా రావడంతో సురేంద్ర బైక్‌ను అదుపు చేసే క్రమంలో రోడ్డు పక్కన ఉన్న ఇనుప రేలింగ్‌కు బలంగా ఢీకొట్టాడు. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరు ఎగిరి కిందపడటంతో సురేంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. సురేశ్‌కు తీవ్ర గాయాలు కాగా స్థానికుల సమాచారంతో 108లో వనపర్తి ఏరియా దవాఖానకు తరలించారు. మృతుడి తండ్రి మల్లేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


సురేంద్ర (ఫైల్)

### కోనేరులో పడి వ్యక్తి..

వడ్డేపల్లి, జూన్16: బేతంచర్లలోని మద్దిలేటిస్వామి కోనేరులో ఈతకు వెళ్లి వ్యక్తి మృతిచెందిన ఘటన శనివారం చోటుచేసుకున్నది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. వడ్డేపల్లికి చెందిన మహేశ్(34) మద్దిలేటి స్వామి దర్శనానికి వెళ్లి ఆలయ కోనేరులో స్నానానికి దిగాడు. నీటి లోతు తెలియకుండా ముందుకెళ్లడంతో నీటిలో మునిగిపోయాడు. ఆదివారం ఉదయం వ్యక్తి మృతదేహం బయటపడింది. మృతుడికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు.

## నేటి నుంచి వైకుంఠవాసుడి బ్రహ్మోత్సవాలు

రాజోళి, జూన్ 16: రెండో తిరుపతిగా పిలువబడే రాజోళి మండల కేంద్రంలో వెలిసిన లక్ష్మీవైకుంఠ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం నుంచి వారంపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉత్సవాలను నిర్వహిస్తారు. భూదేవి, శ్రీదేవి, లక్ష్మీదేవి సమేత లక్ష్మీవైకుంఠ నారాయణ స్వామిగా కొలువుదీరి భక్తులకు దర్శనమిస్తారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాలను ముస్తాబు చేశారు.

## స్వామివారికి వెండి మొలతాడు వితరణ


అర్చకుడికి మొలతాడును అందజేస్తున్న దాత

మల్దకల్, జూన్ 16 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వర స్వామికి ఆదివారం గట్టు మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఎంపీడీవో మధుసూదన్‌రావు దంపతులు 85గ్రాముల వెండి మొలతాడును వితరణ చేశారు. ముందుగా మొలతాడును ఆలయ అర్చకులు రవిచారి స్వామివారి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలను స్వామివారి శేషవస్త్రంతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం


భగవద్గీతపై విస్తృత ప్రచారం చేస్తున్న సంఘం నేతలు

కొత్తకోట, జూన్16 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్డులో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి భగవద్గీతపై ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పురుషోత్తం, శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణ, శివ, జహంగీర్, వేణు, భాస్కర్‌రెడ్డి, రాములు, రవి, మహేశ్వరి, పద్మ ఉన్నారు.

## సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం విఫలం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

అయిజ, జూన్ 16: జిల్లాలోని కేజీబీవీలు, కళాశాలలు, పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, దీంతో జిల్లాలో బాలికల విద్య అస్తవ్యస్తంగా మారిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. విద్యకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు నిధులు పుష్కలంగా అందిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం బాలికల విద్య ఖర్చుచేయడంలేదన్నారు. జిల్లాలోని 12 కేజీబీవీలను కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసి అదనంగా సీట్లు పెంచాల్సి ఉన్నప్పటికీ అధికారులు, ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నించలేదని విమర్శించారు. ఆదివారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బాలికల విద్యకు కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం నిధులను వినియోగించక సౌకర్యాలు కల్పించకపోవడంతో బాలికలను విద్యకు దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేజీవీల్లో సీట్లు లభించకపోవడంతో ఎంతోమంది సీడ్‌పత్తి పనులకు వెళ్తున్నారని తెలిపారు. ఉన్న కేజీబీవీల్లో సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందదన్నారు. బాలికలకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించలేదన్నారు. తెలంగాణలో మద్యానికి మంత్రి ఉన్నారని, విద్యాశాఖకు మంత్రి లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బాలికల విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ కేజీబీవీల్లో సీట్ల సంఖ్య పెంచడం, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గోపాలకృష్ణ, భీంసేన్‌రావు, వెంకటేశ్ యాదవ్, చిన్నికృష్ణ, వెంకటేశ్‌నాయుడు, మాసుమ్, రామాంజనేయులు, రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఆదమరిస్తే అధోగతి

- ప్రమాదభరితంగా అంతర్రాష్ట్ర వంతెన
- కుంగిపోవడంతో ఏర్పడిన గోతులు
- పట్టించుకోని ఆర్‌అండ్‌బీ అధికారులు
- ఆందోళన చెందుతున్న వాహనచోదకులు

అయిజ, జూన్ 16: మూడు రాష్ట్రాల రాకపోకలకు అనువుగా ఉన్న అంతర్రాష్ట్ర రహదారిపై ఉన్న వంతెన ప్రమాదభరితంగా మారింది. ఎప్పుడో నిర్మించిన వంతెన (శ్లాబ్ కల్వర్టు) వంతెన శిథిలావస్థకు చేరుకున్నది. నిత్యం వేలాది వాహనాలు వంతెనపై రాకపోకలు సాగిస్తున్నాయి. వంతెనను పునర్నిర్మించాలని వాహనచోదకులు కోరుతున్నా ఆర్‌అండ్‌బీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో వంతెనపై పెద్ద గోతులు ఏర్పడుతున్నాయి. ఇప్పటికే పూర్తిగా శిథిలమైన వంతెన స్థానంలో హైలెవల్ వంతెన నిర్మించాలని వాహనచోదకులు, ప్రజలు కోరుతున్నా ఆ దిశగా అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయిజ పట్టణానికి సమీపంలోని కర్నూల్ రహదారిపై వంతెన (శ్లాబ్ కల్వర్టు) కొన్నేళ్ల కిందట నిర్మించారు. ఏపీ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ ఉన్న అంతర్రాష్ట్ర రహదారి ఉంది. 2009 అక్టోబర్‌లో పెద్దవాగుకు భారీ వరద రావడంతో వంతెన కుంగింది. ఇరువైపులా ఉండే బకెట్లు కొట్టుకుపోయాయి. దీంతో వంతెన మరింత శిథిలమవుతున్నది. ఈ క్రమంలో వంతెనను హైలెవల్ వంతెనగా మార్చాలని అయిజ పట్టణ ప్రజలు కోరుతున్నారు. కేసీఆర్ హయాంలో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రభుత్వం మారడంతో ప్రతిపాదనలు బుట్టదాకలయ్యాయి. ప్రస్తుతం వంతెనపై పెద్ద గోతులు పడుతున్నాయి. నిత్యం వేలాది వాహనాలు, ద్విచక్రవాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు, భారీ కంటైనర్లు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ క్రమంలో గోతిలో వాహనాలు ఇరుక్కుపోతే పరిస్థితి ఏమిటని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శిథిలావస్థకు చేరుకున్న వంతెనకు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, శాశ్వత పరిష్కారం కోసం హైలెవల్ వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. గోతిపడిన ప్రాంతంలో కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో వాహనాలు గోతిలోకి పడిపోతే ప్రమాదాల బారిన పడుతామని వాహనచోదకులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు వంతెనకు మరమ్మతులు చేపట్టడంతోపాటు శాశ్వత హైలెవల్ వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు.


కర్నూల్ రహదారి వంతెనపై పడిన గొయ్యి

## రైస్ మిల్లు జిల్లా ప్రధాన కార్యదర్శికి సన్మానం


వెంకటరమణను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నేతలు

కొత్తకోట, జూన్ 16 : వనపర్తి జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వనాథం వెంకటరమణను ఆదివారం ప్రపంచ మానవహక్కుల సంఘం నాయకులు తిరుపతిరెడ్డి, లింగేశ్వర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సి.బాబురెడ్డి ఘనంగా సన్మానించారు. రైతు ఆగ్రో ఇండస్ట్రియల్ ముమ్మళ్లపల్లి సాయిలక్ష్మి ట్రేడర్స్ అధినేత వెంకటరమణను ఆర్యవైశ్య నేతగా పలు సేవలందించడంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ముమ్మందు ఆయన సేవలు జిల్లాతో పాటు ఆర్యవైశ్య సంఘంలో విస్తరించాలని వారు కోరారు. సన్మానించిన వారిలో వెంకటప్రసాద్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**ఉద్యోగ అవకాశం**
★ **NBFC** కంపెని నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం **15K** నుండి **20K** వరకు ఇవ్వబడును. సం.ప్ర. **8660148086, 9590125555.**
**NT-MBNR**

**CHANGE OF NAME**
★ I, **MOHMMED NAZHARI** W/o : **MOHMMED MUNEER AHAMED,** R/o: 2-199, Anampally Street, Makthal, Narayanpet – 509208, Changed My Name as **MAZHARI BEGUM.**
NT-MBNR

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794